
తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT
THE LARGEST TELUGU DAILY NEWS PAPER
ఎడిటర్: బక్క రవీందర్ సంపుటి:1 . సంచిక 176 శుక్రవారం , 31-01-2025
Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.

## మెడికల్ పీజీ లోకల్ కోటా- సుప్రీం తీర్పుపై హరీశ్ ఆందోళన



పీజీ మెడికల్ సీట్లలో 50 శాతం లోకల్ రిజర్వేషన్ చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో తెలంగాణతోపాటు, దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు.


## భారీగా గంజాయి పట్టివేత

**మునిపల్లి / సంగారెడ్డి ,జనవరి 30 (డైలీ రిపోర్ట్):**



ఒడిశా నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న 32కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని, ఏడుగురిని రిమాండ్‌కు తరలించినట్లు సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు తెలిపారు. గురువారం మునిపల్లి మండలం బుధేరా పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు.

### పోలీసులకు సీపీఆర్‌పై నాలుగురోజుల శిక్షణ



ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం రోజుకు రూ.1.15 లక్షల మంది చొప్పున, ఏటా దాదాపు 5.8 కోట్ల మంది గుండెపోటుతో మరణిస్తున్నారని, సీపీఆర్‌పై అవగాహన ఉంటే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడవచ్చని నగర సీపీ సీవీ ఆనంద్ అన్నారు. మెహిదీపట్నంలోని మైత్రి ఆస్పత్రి సహకారంతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన నాలుగు రోజుల సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని సీపీ ప్రారంభించారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### బీజేపీ అభ్యర్థికి మోదీ పాదాభివందనం



ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థికి పాదాభివందనం చేయడం ఆకట్టుకొంది. గురువారం ఘోండాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ సన్నివేశం చోటు చేసుకుంది. సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రధానికి పరిచయం చేశారు. వారంతా ఆయనకు పాదాభివందనం చేశారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### కేజ్రీవాల్ ఆరోపణలపై ఈసీ ఆదేశాలు



యమునా నదిలో బీజేపీ విషం కలిపిందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ఈసీ మరోమారు కన్నెర్ర చేసింది. హరియాణా బీజేపీ ప్రభుత్వం యమునా నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలను వదులుతూఢిల్లీ ప్రజలను హతమార్చాలని చూస్తోందన్న ఆరోపణలపై తగిన సాక్ష్యాధారాలను చూపించాలని ఆదేశించింది

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### అమెజాన్‌లో మళ్లీ ఉద్యోగుల తొలగింపు




దిగ్గజ సంస్థ అమెజాన్‌లో మళ్లీ ఉద్యోగుల తొలగింపు మొదలయింది. వ్యయాల తగ్గింపు, నిర్వహణను గాడిలో పెట్టడం, అధికారుల స్థాయిలో ఉన్న యంత్రాంగాన్ని కుదించడం, ఉద్యోగుల సామర్థ్యం పెంపు తదితర లక్ష్యాలతో యాజమాన్యం నిర్ణయం తీసుకొంది. ఇందులో భాగంగా తొలుత కొన్ని చోట్ల పరిమితంగా లేఆఫ్‌లు ప్రకటిస్తోంది

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

## ప్రధాన వార్తలు

### జర్వేషన్ల పెంపు తరువాతే స్థానిక ఎన్నికలు



రిజర్వేషన్ల పెంపు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. అధికార యం త్రాంగం వల్ల పథకాలు కొంత క్షేత్రస్థాయిలోకి వెళ్లడం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కొంత ఆలస్యం కావచ్చు కానీ, ప్రజల్ని మాత్రం మోసం చేయమని, బిఆర్ఎస్ మాదిరిగా అబద్ధాలు చెప్పి చేతులు ఎత్తేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని పథకాల అమలు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:


### ఫోన్‌ట్యాపింగ్ నిందితులకు బెయిల్



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న మాజీ అదనపు ఎస్‌పి భుజంగరావు, మాజీ డిసిపి రాధాకిషన్‌రావుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు హైకోర్టు పేర్కొంది.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:


### బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లు



వాడివేడిగా సాగనున్న సభలు కుంభమేళా తొక్కిసలాటపై చర్చకు పట్టుబట్టనున్న ప్రతిపక్షం రాష్ట్రపతి ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### గాలిలోనే హెలికాప్టర్, విమానం ఢీ



అమెరికా రాజధాని వాషింగ్టన్ సమీపంలోని రొనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్ పోర్టులో ప్యాసింజర్ విమానం, మిలిటరీ హెలికాప్టర్ ఢీకొన్నాయి. విమానంలో ప్రయాణిస్తున్న 64 మంది, హెలికాప్టర్‌లో ఉన్న ముగ్గురు మొత్తం 67 మంది ప్రాణాలు కోల్పోయారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతి పెద్దప్రమాదమని అధికారులు చెబుతున్నారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

## బీఆర్ఎస్ కార్పొరేటర్లు అరెస్ట్



**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:**

జీహెచ్‌ఎంసీ సర్వసభ్య సమావేశంలో గందరగోళం చోటు చేసుకుంది.గురువారం నాడు బడ్జెట్ ఆమోదం అనంతరం ప్రజా సమస్యలపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టడంతో సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారితీసింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి సమక్షంలోనే కార్పొరేటర్లు పరస్పరం తోసుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లను మార్షల్స్ బయటకు తీసుకెళ్లారు. అనంతరం వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న తమ కార్పొరేటర్లను తిరిగి సభకు తీసుకువచ్చాకే సభను కొనసాగించాలని నినాదాలు చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ సభ్యులు మేయర్ పైకి పేపర్లు విసిరారని, అందుకు వారు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు.ప్రశ్నోత్తరాల అనంతరం ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు కోరారు. ఈ పరిణామాల నేపథ్యంలో సభలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో మేయర్ బీఆర్ఎస్ కార్పొరేటర్లను సస్పెండ్ చేశారు. వారిని మార్షల్స్ సభ నుంచి బయటకు పంపించగా, వారు జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.

## నూతన ఉస్మానియాకు నేడు సీఎం శంకుస్థాపన



**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:**

ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం గోషామహల్ స్టేడియంలో శంకుస్థాపన చేయనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవనంలో 30 విభాగాలు 2 వేల పడకలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి విభాగంలో ఒక్కో ఆపరేషన్ థియేటర్, ఆధునిక సదుపాయాలతో ఆస్పత్రిని నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ ఆస్పత్రి భవనం నమూనా చిత్రాన్ని గురువారం విడుదల చేశారు ప్రతి విభాగంలో ఒక్కో ఆపరేషన్ థియేటర్, ఆధునిక సదుపాయాలతో ఆస్పత్రిని నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ ఆస్పత్రి భవనం నమూనా చిత్రాన్ని గురువారం విడుదల చేశారు..

## గాంధీజీకి నివాళులు



**లాంగర్ హౌస్ /హైదరాబాద్ జనవరి 30 (డైలీ రిపోర్ట్):**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బాపు ఘాట్ లో నివాళులు అర్పించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ కూడా పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫోన్లకే ఈ ఏడాది ఇంటర్మీడియేట్ హాల్ టికెట్లు




**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:**

విద్యార్థుల ఫోన్లకే ఈ ఏడాది ఇంటర్మీడియేట్ హాల్ టికెట్లు రానున్నాయి. గతంలో కేవలం కళాశాలలకు హాల్ టికెట్లు పంపించడంతో పాటు వెబ్‌సైట్‌లో పెట్టి డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించేవారు. కానీ ఈ సారి ఇంటర్ బోర్డు అధికారులు విద్యార్థులు ఇచ్చిన మొబైల్ ఫోన్ నెంబర్లకు లింకు పంపిస్తున్నారు. ఆ లింకుపై క్లిక్ చేసి మొదటి ఏడాది విద్యార్థులు ఎస్‌ఎస్‌సి హాల్‌టికెట్ నెంబర్, రెండో ఏడాది విద్యార్థులు మొదటి ఏడాది హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే వారి హాల్‌టికెట్ వస్తుందని, ఆ హాల్‌టికెట్‌తో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావచ్చని అధికారులు తెలిపారు. బుధవారం నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలు ఉన్నందున ఇప్పటికే వారికి లింకు పంపించామని పేర్కొన్నారు.